నేటి దినపత్రిక
# సూర్య


కర్నూలు | నంద్యాల

బుధవారం | 15 నవంబర్ 2023 పేజీలు 8

నిర్ణీత కాల వ్యవధిలోపు

# మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్ జి.సృజన


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పరిశ్రమలకు సంబంధించి వివిధ శాఖల అనుమతులను నిర్ణీత కాల వ్యవధిలోపు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీయల్ ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ ఏప్రిల్ 1వతేదీ నుంచి ఇప్పటి వరకు కొత్త పరిశ్రమలకు, ఇప్పటికే ఉన్న పరిశ్రమలకు రెన్యూవల్స్‌కు సంబంధించి 117అర్జీలు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చాయని, వాటిలో 10అర్జీలను ఆమోదించడం జరిగిందన్నారు. ఒకవేళ వచ్చిన దరఖాస్తుకు అర్హత లేక తిరస్కరించిన పక్షంలో తిరస్కరించడానికి మిగతా 2లో



## కర్నూలు టికెట్ కోసం
# వైసీపీలో బహుముఖ పోరు

– ఎమ్మెల్యే హఫీజ్‌కు ఎస్వీ, అహమ్మద్‌అలీ నుంచి ముప్పు





**కర్నూలు, సూర్యప్రతినిధి:** కర్నూలు శాసనసభ నియోజకవర్గం నుంచి అధికార వైఎస్సార్‌కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. వీరిలో ప్రధానంగా ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నేత అహమ్మద్‌అలీఖాన్‌లతో పాటు ఓ ప్రభుత్వ ఉద్యోగి తీవ్రంగా ప్రయత్నిస్తు న్నారు. ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ పనితీరుపై అధిష్టానం తీవ్ర అసంతృప్తితో ఉందని, ఈసారి టికెట్ రాకపోవచ్చంటూ పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. ఈ కారణంగానే కర్నూలు శాసనసభ మిగతా 2లో

## కార్తీక మాసోత్సవాలు
# ప్రారంభం

- భక్తుల రద్దీతో కళకళలాడుతున్న శ్రీగిరి
- భక్తుల రద్దీ దృష్ట్యా కార్తీకమాసంలో గర్భాలయ, సామూహిక అభిషేకాలు పూర్తిగా నిలుపుదల
- స్పర్శ దర్శనం, ఇతర అర్జీత సేవల టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటు




పవిత్ర కార్తీక మాస ప్రత్యేకత ఈ దీపపు కాంతులు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసోత్సవాలు మంగళవారం రోజు నుండి ప్రారంభమయ్యాయి. ఈ కార్తీకమాసోత్సవ నిర్వహణకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి. భక్తులకు వసతి, మంచినీటిసరఫరా, సౌకర్యవంతమైన దర్శనం, స్వామి అమ్మవార్ల ఆర్జితసేవలు, పారిశు ధ్యం, సోమవారాలు, మిగతా 2లో


శ్రీశైలం లో వెలుగులు చిందిస్తున్న కార్తీక దీపం

# ఆకాశ దీపం

**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** కార్తీకమాసం సందర్భంగా మంగళవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపం వెలిగించారు. కాగా కార్తీకమాసం ముగింపు వరకు కూడా ప్రతిరోజూ ఈ దీపాన్ని వెలిగిస్తారు. ఆలయ ప్రధాన ధ్వజస్తంభానికి పై భాగమున ఈ ఆకాశదీపం మిగతా 2లో






సూర్య

బుధవారం | 15 నవంబర్ 2023

# నిర్ణీత కాల వ్యవధిలోపు మంజూరు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

గల కారణాన్ని అర్జీదారుడికి స్పష్టం తెలియజేయాలన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా 2023-23వ సంవత్సరంలో టార్గెట్ పెంచాలని పరిశ్రమల శాఖ మేనేజర్‌ను ఆదేశించారు. పరిశ్రమలకు ప్రోత్సహాలకు సంబంధించి 18క్లెయిమ్స్‌కు రూ.1.7కోట్ల మంజూరు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం ద్వారా వాహనాలు మంజూరైన వాహనాలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లేటప్పుడు ఇంటర్‌స్టేట్ ఆన్‌లైన్ పేమెంట్‌కు అనుమతించడం లేదని, ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని డీటీసీని ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల జీఎం ప్రసాద్, ఆర్డీవో హరిప్రసాద్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, డీటీసీ శ్రీధర్, డీపీవో నాగరాజునాయుడు, ఏపీఎంఐపీ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి, ఏపీఐఐసీ జెడ్ఎం సోమశేఖర్‌రెడ్డి, చేనేత సహాయ సంచాకులు హరిప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి మునిప్రసాద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయకుమార్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్ పాల్గొన్నారు.

# ఆకాశ దీపం

(మొదటిపేజీ తరువాయి)

నెలకొల్పబడుతుంది. అదేవిధంగా ప్రతిరోజు కూడా ధ్వజస్తంభం వద్ద ఈ ఆకాశదీపం వెలిగించడం జరుగుతుంది. కాగా మంగళవారం సాయంత్రం ఈ ఆకాశదీప ప్రజ్వలనకు ముందుగా అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించారు. అనంతరం దీప ప్రజ్వలన, దీపారాధన జరిపి ఈ ఆకాశదీపాన్ని వెలిగించినా, చూసినా సకల పాపాలు నశించి అనంతపుణ్యం కలుగుతుందని, వ్యాధులు తొలగి ఆయురారోగ్యాలు చేకురుతాయని చెప్పబడింది

# నేటి బాలలే రేపటి పౌరులు

## – ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ బేతం కృష్ణుడు



మాట్లాడుతున్న బేతం కృష్ణుడు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్**: నేటి బాలలే రేపటి పౌరులు అని ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ బేతం కృష్ణుడు అన్నారు. మంగళవారం కర్నూలు మండలంలోని మిలటరీ కాలనీ హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బేతం కృష్ణుడు హాజరై మాట్లాడారు. మన దేశ సంపద మన దేశ పౌరులేనన్నారు. బాలబాలికలు అందరూ విద్యాభాస్యం చేసేటప్పుడే విద్యాబుద్ధులు నేర్చుకొని సమాజానికి, మన జాతికి ఉపయోగపడే విధంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు బాటలు వేసిన నెహ్రూ

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** యువత భవిష్యత్తుకు జవహర్‌లాల్ నెహ్రూ బాటలు వేశారని కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప పేర్కొన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ తొలి మాజీ ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలల దినోత్సవాన్ని బాల్ దివాస్ అన్నారు. పిల్లలపై ప్రేమ అప్యాయత అమితమైందనే చిహ్నంగానే బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. నేటి పౌరులే రేపటి పౌరులు దేశ భవిష్యత్తును మార్చగల పౌరులని భావించేవారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పట్టణకార్యదర్శి సాయినాథ్, యువనాయకులు శ్రీనిత్, ఐఎన్‌టీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు జయరాం,. మద్దిలేటి, నిస్సార్ అహ్మద్, రామాంజి, మొలగవలి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు టికెట్ కోసం

# వైసీపీలో బహుముఖ పోరు

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలో పోటీ చేసేందుకు ఆసక్తి కనపరుస్తున్నారని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈసారి ఎలాగైనా టికెట్ దక్కించుకోవాలన్న ప్రయత్నంలో భాగంగా ఓ ప్రభుత్వ ఉద్యోగి నేరుగా వైఎస్ కుటుంబంతోనే చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. గతంలో 2014, 2019 ఎన్నికల్లో ఆయన పోటీ చేయాలని భావించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీ అధిష్టానం నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఆయన ప్రభుత్వంలో ఉద్యోగిగానే కొనసాగుతున్నట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో కూడా తన అదృష్టాన్ని పరిరక్షించుకునేందుకు శయశక్తులా ప్రయత్నిస్తున్నారని పార్టీలో చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఉన్న పరిచయాల కారణంగా తనకు టికెట్ వస్తుందన్న ఆశతో పార్టీలోని ఇతర ప్రముఖ నాయకులను కూడా ఆయన తరచుగా కలుస్తూ తనకు మద్ధతు ఇవ్వాలని విన్నవించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన ప్రయత్నాలు ఎలా ఉన్నా గతంలో పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించిన ఎస్వీ మోహన్‌రెడ్డి 2014 ఎన్నికల అనంతరం నాటి అధికార పార్టీ తెలుగుదేశంలో చేరారు. 2019 ఎన్నికల్లో టీడీపీ టికెట్ ఆశించిన ఎస్వీ మోహన్‌రెడ్డి అది దక్కకపోవడంతో తిరిగి వైసీపీలో చేరారు. అప్పుడు వైసీపీ టికెట్ దక్కించుకున్న హఫీజ్‌ఖాన్‌కు సంపూర్ణ మద్ధతు ఇచ్చి ఆయన గెలుపుకు ఎస్వీ తన వంతు ప్రయత్నాలు చేశారు. అయితే ఎన్నికల అనంతరం కొంతకాలానికే వారి మధ్య విబేధాలు పొడచూపడంతో హఫీజ్‌ఖాన్‌కు ఎస్వీ దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఎస్వీ మోహన్‌రెడ్డి సతీమణి ఎస్వీ విజయమనోహరికి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ పదవిని పార్టీ అధినేత వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి కట్టబెట్టారు. తాజాగా తనకు గాని, తన భార్య విజయమనోహరికి గాని టికెట్ ఖచ్చితంగా వస్తుందని ఆయన విశ్వాసంతో ఉన్నారు. ఇక 2014 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్న మైనార్టీ నేత అహమ్మద్‌అలీఖాన్ 2014 ఎన్నికల తర్వాత రాజకీయాలకు కొంతకాలం దూరంగా ఉన్నారు. ఇటీవలే 6నెలల క్రితం ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకొని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. జిల్లా కేంద్రమైన కర్నూలులో ఉన్న ముస్లిం, మైనార్టీ వర్గాల్లో అహమ్మద్‌అలీ కుటుంబానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆ కారణంగానే ఆయన టికెట్ తనకే వస్తుందన్న ఆశతో ఉన్నారు. మరోవైపు పార్టీ కోసం పార్టీ ఆవిర్భావం నుంచి కృషి చేస్తున్న ఇద్దరు ద్వితీయశ్రేణి నాయకులు కూడా పార్టీలోని రాష్ట్ర నాయకుల ఆశీస్సుల కోసం ప్రయత్నిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌కు ఎస్వీ మోహన్‌రెడ్డి, అహమ్మద్‌అలీఖాన్‌తోనే ముప్పు ఎక్కువగా ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. హఫీజ్‌ఖాన్ పనితీరుపై పార్టీ అధిష్టానంలో ఎలాంటి అభిప్రాయం ఉందనేది స్పష్టత లేదని పార్టీ ఎవరికి టికెట్ ఇస్తే వారికి తమ వంతు మద్ధతు ఇచ్చి గెలిపిస్తామని పార్టీలోని ద్వితీయశ్రేణి నాయకులు స్పష్టం చేస్తున్నారు. హఫీజ్‌ఖాన్ పనితీరు బాగోలేదని ఆయన అభ్యర్థిత్వాన్ని మార్చాలని పార్టీ అధిష్టానం భావిస్తే మరొకరికి పోటీ చేసే అవకాశం కల్పించడం తథ్యమని వారంటున్నారు. పార్టీ నిర్ణయాలు ఇప్పుడే చెప్పడాలమని ఎన్నికలకు ముందే స్పష్టత వస్తుందని పార్టీ కార్యకర్తలు, వార్డు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## చెత్తా చెదారంతోనే క్షేత్రంలోకి

# ఎలుగుబంటి ప్రవేశం



చెత్తను పరిశీలిస్తున్న అటవీ అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంతో పాటు గ్రామంలో గత కొద్ది రోజులుగా సంచరిస్తున్న ఎలుగుబంటి చెత్తా చెదారం ఉండటంతోనే గ్రామంలోకి ప్రవేశిస్తుందని అటవీ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం డిఆర్ఓ హేమలత, ఎఫ్ఎస్ఓ ప్రతాప్‌లు క్షేత్ర పరిసర ప్రాంతాలన్నీ పరిశీలించారు. మంగళవారం ఉదయం క్షేత్ర పరిధిలో ఎలుగుబంటి సంచరించడం పై వారు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఈఓకు లేఖ సమర్పించారు. క్షేత్ర పరిధిలో పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని చెత్తా చెదారాలు లేకుండా, వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని వారు ఆలయ అధికారులను కోరుతూ లిఖిత పూర్వక లేఖను సమర్పించారు. ఎలుగుబంటి సంచారంపై తగు చర్యలు తీసుకోవాల్సిందిపోయి నామమాత్రంగా పరిసరాలను పరిశీలించి ఈ చెత్తా చెదారంతో ఎలుగుబంటి వస్తుందని సాకులు చెప్పడం సరైనది కాదని ఎలుగుబంటిని పట్టి అడవిలోకి పంపడమా లేక అడవి మృగాలు క్షేత్ర పరిధిలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

## ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే

# మరోసారి వైఎస్‌జగన్ సీఎం కావాలి



మాట్లాడుతున్న జగన్నాథరెడ్డి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి వైఎస్‌జగన్ సీఎం కావాలని మాజీ జడ్పీటీసీ జగన్నాథరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పగిడిరాయి గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్.జగన్ నెరవేర్చారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుల టిఎండి హుసేన్, పులికొండ నాయక్, నారాయణనాయక్, జిట్టా నగేష్‌యాదవ్, హనుమంతు, అట్లా గోపాల్‌రెడ్డి, సోమశేఖరరెడ్డి, రంగనాథరెడ్డి, చాంద్‌బాష, గోపాల్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, వడ్డె వెంకటరాముడు, రంజాన్, మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

# కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి, కార్తీకపౌర్ణమిరోజున జ్వాలాతోరణోత్సవం, నదీహారతి మొదలైన వాటికి సంబంధించి పలు ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

**సిబ్బందికి ప్రత్యేక విధులు :** భక్తులకు సేవలు అందించేందుకుగాను కార్తికమాసంలో రద్దీరోజులందు కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి.

**దర్శన ఏర్పాట్లు :** వేకువజామున 3 గంటలకు ఆలయద్వారాలు తెరచి, ప్రాతఃకాల పూజల అనంతరం వేకువజామున 4.30 నుంచి సాయంకాలం గం. 4.00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 11.00ల వరకు దర్శనాలు కొనసాగుతాయి. రెండు విడతలుగా ఆర్జిత చండీ హెూమము మరియు రుద్రహెూమం జరిపించబడుతాయి. క్యూ కాంప్లెక్స్ లోని భక్తులకు నిరంతరం మంచినీరు,



కార్తీక దీపమా అందుకో మా నమస్సులు... అందించు ఆశీర్వాదాలు

అల్పాహారం అందజేయబడుతున్నాయి. భక్తులందరికీ సౌకర్యవంత మైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీకమాసంలో శ్రీస్వామివారి గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయ బడ్డాయి. అదేవిధంగా భక్తులు రద్దీరోజులలో ( మొత్తం కార్తికమాసం 13 రోజులు) శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేయబడింది. ఈ రోజులలో భక్తులకు అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరుగుతుంది.

కాగా సాధారణ రోజులలో రోజుకు నాలుగు విడతలు శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి వీలు కల్పించబడింది. ఈ స్వామి స్పర్శదర్శనం టికెట్లు కేవలం ఆన్లైన్లో మాత్రమే అందుబాటులో ఉంటాయి.

**లడ్డు ప్రసాదాలు :** కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడుతున్నాయి.

**పుష్కరిణి వద్ద లక్షదీపార్చన మరియు పుష్కరిణి హారతి :** కార్తీకసోమవారాలలో మరియు పౌర్ణమి రోజున "పుష్కరిణి " వద్ద లక్షదీపోత్సవం మరియు పుష్కరిణి హారతి కార్యక్రమాలు నిర్వహించబడుతాయి.

**కార్తీక దీపోత్సవం :** భక్తులు కార్తీకదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర శివవీధి (మాడవీధి) మరియు గంగాధర మండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**పుణ్యనదీహారతిజి :** కార్తీక పౌర్ణమి నవంబరు 27 తేదీ అయినప్పటికీ, ఆ ముందురోజు అనగా 26వ తేదీ ఆదివారం రోజుననే ప్రదోషకాలంలో (సాయంకాలానికి) పౌర్ణమి ఘడియలు రావడం జరిగింది. అందుకే 26వతేదీ సాయంకాలానే కృష్ణవేణినదీమతల్లికి పుణ్యనదీహారతి కార్యక్రమం జరిపించబడుతుంది. ఈ సందర్భంగా పాతాళగంగ వద్ద ఉన్న కృష్ణవేణీ విగ్రహానికి పూజాధికాలు, సారె సమర్పణ జరిపించబడుతాయి.



శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం క్యూ కట్టిన భక్త జనం

అదేవిధంగా జ్వాలాతోరణ కార్యక్రమం కూడా 26వ తేదీ సాయంకాలాన నిర్వహించబడుతుంది.

**సాంస్కృతిక కార్యక్రమాలు :** ఆలయ నిత్యకళావేదిక వద్ద ప్రతిరోజు ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ బడుతాయి. ఈ సంవత్సరం శ్రీశైలదేవస్థానం మరియు జాతీయ సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ సంస్థ దక్షిణప్రాంతీయ కేంద్రం బెంగళూరు వారి సంయుక్త నిర్వహణలో పలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది. అదేవిధంగా దేవస్థానం పక్షాన కూడా కొన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. లక్షదీపోత్సవం, పుష్కరిణిహారతి రోజులలో పుష్కరిణి వద్ద ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతాయి.

సూర్య



## ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలి

**- జిల్లా నోడల్ అధికారి జగదీస్ చంద్రారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ అధికారి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో అయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని 104 జిల్లా నోడల్ అధికారి జగదీస్ చంద్రారెడ్డి పేర్కొన్నారు.మంగళవా రం చాగలమర్రి ప్రభుత్వ వైద్యశాలను ఆక స్మికంగా తనిఖీ చేసారు.అనంతరం జరి గిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ం క్రింద 236 మందిని వివిధ పట్టణాలలోని ఆరోగ్య శ్రీ వైద్యశాలలకు శ్రీ ప్రతిపాదించగా అందులో154 మంది చికిత్సలు చేయించుకున్నారనిమిగతా82 మందికి చికిత్సలు చేయించే బాధ్యత ఆయా ఎంఎల్హెచ్పి,ఆరోగ్య,ఆశ కార్యకర్తలదే అన్నారు.వారికి త్వరగా చికిత్స లు చేయించి మెరుగైన వైద్యం అందేటట్లు చూడాలన్నారు.కార్యక్రమంలో వైద్యాధికారులు ఇమ్రా న్, సుల్తానా,సిహెచ్ఓ రమణమ్మ,ఎంపిహెచ్ఓ వెంకటేశ్వర్లు హెల్త్ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్వైజర్లు రామలింగారెడ్డి,రామచంద్రుడు,వైద్య,ఆరోగ్య సిబ్బంది,ఆరోగ్య,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి పార్టీల అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం- గానిగ బాషా

**ఎమ్మిగనూరు జనసేన - టిడిపి పార్టీల సమావేశాల నిర్వహణ బాధ్యులుగా రేఖగౌడ్ ఎంపిక**



**గోనెగండ్ల,మేజర్న్యూస్ :** జనసేన-టిడిపి పార్టీల ఆధ్వర్యంలో నియోజక వర్గ స్థాయిలో నిర్వహి ంచే సమావేశా లకు నిర్వహణ సంప్రదింపుల బాధ్య తలను జనసేన పార్టీ ఎమ్మిగనూరు ఇంఛార్జి రేఖగౌడ్ ఎంపికపై గోనెగం డ్ల మండల జనసేననాయకులు గాని గ బాషా, మాలిక్, ఖాసిం వలి,హర్షం వ్యక్తం చేశారు.ఉభయ పక్షాల ఆధ్వర్యంలో జరిగే సమావేశాలకు కార్య క్రమాలకు కార్యకర్త లను సమన్వయ పరిచే బాధ్యతలను అధినేత పవన్ కళ్యాణ్ అప్పగిం చారని త్వరలోనే అధి ష్టానం పిలుపు మేరకు నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థా యిలో చేసే భవిష్యత్ కార్యాచరణపై జనసేన - టిడిపి పార్టీలు ఉమ్మడిగా ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ఉమ్మడి పార్టీల నుంచి పోటీచేసే అభ్యర్థి గెలుపే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కోసం సైనికుల్లా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్ది లేటి, మల్లి, వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన కార్తీక మాస ఉత్సవాలు

**కర్నూలు టౌన్, మేజర్న్యూస్ :** నగరంలోని అన్ని శివాలయాల్లోని ఈశ్వరుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంభం కావడంతో స్వామి వారికి వేదపం డితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య అభిషేకాలు నిర్వహించారు. స్వామిని బిల్వపత్రాలు, మల్లెపూలు, చామంతి పుష్పాలతో అలంకరించారు. శివాలయాల్లో శివస్వాములు శివదీక్షలను తీసుకున్నారు. బళ్లారిచౌరస్తాలోని అభయాంజనేయస్వామి ఆలయంలో భక్తులు హనుమాన్దీక్ష ను స్వీకరించారు. నేటి నుంచి డిసెంబర్ 12వతేదీ వరకు కార్తీక మాసం పూజలు జరుగుతాయి.

## 17న జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :** ఈ నెల 17వతేదీన నగరంలోని ఔట్డోర్ స్టేడియంలో కర్నూలు జిల్లా స్థాయి అండర్-14, అండర్-19 బాలికల విభాగంలో షూటింగ్ బాల్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఈశ్వర్నాయుడు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 9 నుంచి 11వతేదీ వరకు బాపట్ల జిల్లాలో జరిగే 42వ అండర్-19 రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో కర్నూలు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. మరిన్ని వివరాల కోసం 7013886343 నెంబరును సంప్రదించాలన్నారు.

## మహిళాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**టిడిపి నాయకులు ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి**



మహిళలకు పథకాల గురించి వివరిస్తున్న టిడిపి నాయకులు

**డోన్, మేజర్న్యూస్ః** నాటి నుండి నేటి వరకు కూడా తెలుగుదేశం పార్టీ హయాంలోనే మహిళలు ఆర్థిక ంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, వారి అభి వృద్ధికి కృషి చేయడం జరిగిందని టిడిపి నాయకులు ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి అన్నారు. డోన్ నియోజ కవర్గం టిడిపి ఇంచార్జ్ మన్నె సుబ్బారెడ్డి ఆదేశాలనుసారం పట్టణ టిడిప అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం పట్టణంలోని పాతపేట 10వ వార్డులో బాబుషూరిటీ..భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి టిడిపి నాయకులు ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి, నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు ప్రజావై ద్యశాల బెస్త మల్లికార్జునలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వార్డులోని ఇంటింటికి తిరుగుతూ మినీ మహనాడులో ప్రకటించిన మేనిఫెస్టోను కరపత్రాల ద్వారా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే మహిళలందరికీ ఆర్టీసి బస్సుల యందు ఉచిత ప్రయాణ సౌకర్యం, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాడికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, ఏపిలోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి యువగళం కింద నెలకు రూ.3వేలు అందజేయడం జరుగుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కబీర్భాషా, సుధాకర్రెడ్డి, మధుగోపాల్రెడ్డి, పార్థురెడ్డి, మాధవి, పెద్దయ్య, సి.మద్దయ్య, పి.లక్ష్మమ్మ, లావణ్య, భాను, రేణుక, అయేషా, షేకుంబీ, బేసిమ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కోసిగిలో తాగునీటి ఎద్దడి తీరుస్తాం

**- బుగేని చెరువు ట్రయల్ రన్ సక్సెస్**

**- హర్షం వ్యక్తం చేసిన కోసిగి ప్రజలు - చెప్పామంటే చేస్తాం**



ట్రయల్రన్ చేపట్టిన వైకాపా నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్ :** ఎన్నో సంవత్సరాల నుండి కోసిగి గ్రామ ప్రజల కు త్రాగునీరు చాలా ఇబ్బందులకు గురవుతున్న వారికి శాశ్వతంగా తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, తనయుడు ధరణీధర్రెడ్డి కృషిచేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఎమ్మెల్యే తనయుడు ధరణీధర్రెడ్డి కోసిగి గ్రామానికి, కోసిగి రైతులకు పులికనుమ ప్రాజెక్టు నుండి సాగు, త్రాగునీరు అందిస్తామని మాట ఇవ్వడం జరిగిందని వైకా పా నాయకులు మురళీరెడ్డి అన్నారు. దీనితో మాట తప్పం.. మడమ తిప్పం.. చెప్పారంటే చేసి చూపిస్తాం.. అనే ధోరణిలో ఎమ్మెల్యే బాలనా గరెడ్డి తనయుడు ధరణీధర్రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. అలాగే గ్రామ ప్రజలకు బుగేని చెరువు నుండి త్రాగునీరు అందించేందుకు పులి కనుమ పైపులైన్ల నుండి మురళీరెడ్డి ట్రయల్రన్ను చేయడం జరిగింది. ఈ ట్రయల్ రన్ సక్సెస్ కావడంతో కోసిగి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా త్రాగు నీరుతోపాటు సాగునీరును కూడా అందిస్తామని తెలి పారు. ట్రయల్రన్ సక్సెస్ కావడంతో కోసిగి ప్రజలు హర్షం వ్యక్తంచేసి కృతజ్ఞతలు తెలిపారు.

**గడప-గడపకు సంక్షేమ పథకాలు అందిస్తాం :** కోసిగిలో 5వ సచివాల యం పరిధిలో సర్పంచ్ అయ్యమ్మ, మురళీరెడ్డి ఆధ్వర్యంలో గడప-గడప ప్రభుత్వం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకా లను, వారి సమస్యలును అడిగి తెలుసుకున్నారు. మూడవ సచివాల యం దగ్గర వైకాపా మండల అధ్యక్షులు బెట్టన్నగౌడు, సహకార సంఘం అధ్యక్షులు నాడుగేని నరసింహులు ఆధ్వర్యంలో వైఏపి నీడ్స్ జగన్.. కార్యక్రమాన్ని చేపట్టారు. జెండా ఆవిష్కరణ చేసి రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డే ముఖ్యమంత్రి అని ధీమా వ్యక్తంచేశారు. ఈకార్య క్రమంలో వైకాపా నాయకులు, అధికారులు, గృహసారథులు, ఆశావ ర్కర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మాదిగల యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయండి



మహాసభ కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**వెల్దుర్తి, మేజర్న్యూస్ః** మాదిగల యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయాలని ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు దాదిపోగు నవీన్మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలో ఎమ్మార్పిఎస్ ముఖ్య నేతలతో కలిసి మాదిగల యుద్ధభేరి మహాసభకు సంబందించి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో అమోదించాలని డిమాండ్ చేశారు. కావున ఈనెల 30వ తేదిన విజయవాడలో జరగబోయే మాదిగల యుద్ధభేరి మహాసభకు వేలాదిగా తరలివచ్చి, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు టైలర్ కృష్ణ, పిటి రాముడు, రామగిడ్డయ్య, మండల నాయకులు ఎల్లకృష్ణ, చిన్న అయ్యన్న, మధు, ఇజ్రాయల్, పుల్లయ్య, మద్దిలేటి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బాబుతోనే రాష్ట్రాభివృద్ధి.. టిడిపి ఇంచార్జ్ కేఈ.శ్యాంబాబు

**వెల్దుర్తిరూరల్, మేజర్న్యూస్ః** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని, టిడిపి పాలనలోనే ప్రజ లు సుఖసంతోషాలతో జీవిస్తారని పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కేఈ.శ్యాంబా బు అన్నారు. బాబుషూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని కిష్టాపురం, కలుగొట్ల గ్రామాలలో నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి కేఈ.శ్యాంబాబు ముఖ్య అతిధిగా పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ మినీ మహనాడులో ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామాలు అభివృద్ధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల కష్టాలను తీర్చాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యపడుతుందన్నారు. కావున రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించు కోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మం డల టిడిపి నాయకులు టి.బలరాం గౌడ్, సీని యర్ నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయు డు, నాగేశ్వరరెడ్డి, రామకృష్ణఆచారి, వీరభద్రుడు, ఎం.బజారు, రామచంద్ర నాయుడు, శశి, కలుగొట్ల రామకృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పథకాలను మహిళకు వివరిస్తున్న కేఈ.శ్యాంబాబు

## పథకాలు వివరించేందుకే పల్లెకు పోదాం

**- జగనన్న సంక్షేమ పథకాలే రాష్ట్రాభివృద్ధి - మండల వైసీపీ కన్వీనర్ తువా లోకేశ్వర్ రెడ్డి**



సంక్షేమ పథకాలు వివరిస్తున్న దృశ్యం

**మిడుతూరు, మేజర్న్యూస్ః** మిడుతూరు మండలంలోని చెవుట్కూరు గ్రామ పంచాయి తీలో ఎంపీపీ, మండల కన్వీనర్ మల్లు వెంకటేశ్వరమ్మ, మండల కన్వీనర్ తువా లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పథకాలు లబ్ధిదారులకు కలిసి ప్రభుత్వ పనితీరును వివరిస్తారు. అయితే పల్లెకు పోదాం అనే పేరుతో వైసీపీ ప్రజల్లోకి చేరువవుతుందని అన్నారు. ప్రభుత్వం అందించిన నవరత్నాలు, విద్యా, వైద్య, జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య రక్ష తదితర పథకాలు మహిళలకు వడ్డీలేని రుణాలను అందిస్తున్న ఘనత జగనన్నదేనని దేశంలో సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్దేనని అన్నారు. అందుకే మరోసారి జగనన్నను సీఎంను చేద్దామని పల్లె పల్లెకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చౌట్కూరు సర్పంచ్ మదార్ సాహెబ్, సహకార సొసైటి చైర్మన్ నాగ తులసిరెడ్డి, వైస్ ఎంపీపీ రబీరసూల్, తువ్వా రామ నాగేశ్వర రెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు గోపాల్రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వైయస్ఆర్సీపీ సోషల్ మీడియా కన్వీనర్ రవికుమార్, శంకర్రెడ్డి,కో ఆప్షన్ సభ్యుడు మౌలా, ఈఓఆర్డీ బాబా ఫకృద్దీన్, సచివాలయ సిబ్బంది, పంచాయితి కార్యదర్శులు, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## చాచాజీ పుట్టిన రోజు.. పిల్లలకు పండుగ రోజు

**- నారాయణ ప్రైమ్ స్కూలులో బాలలదినోత్సవం**

**ఆస్పరి, మేజర్న్యూస్ :**

దేశవ్యాప్తంగా ప్రతిఏడాది నవంబర్ 14న పిల్లల దినోత్సవంగా జరుపు కుంటామని, చాచాజీ పుట్టిన రోజు...పిల్లలకు పండుగ రోజు అని పాఠ శాల డైరెక్టర్ దీప్తి పేర్కొ న్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, నెహ్రూకు పిల్లలంటే ఇష్టమన్నారు. రేపటి దేశభవి ష్యత్తు పురోగతికి నేటి బాలలే పాటు పడతారన్నారు. బాలలదినోత్సవాన్ని పుర స్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు ప్రత్యేక వేషధారణ దుస్తులు ధరించి ప్రత్యేక ప్రదర్శనలు చేశారు. జవహర్లాల్ నెహ్రూ బోధనలు వారసత్వాన్ని గుర్తు చేసుకుంటారన్నారు. అనంతరం పాఠ శాల ప్రధానోపా ధ్యాయులు సతీష్, ఉపాధ్యా యులు ఈశ్వర్, అంజి, జోష్న, గాయత్రి, బాలలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య



# రాష్ట్రంలో దుర్భర పరిస్థితులకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే

**రైతుల విషయంలో ఎమ్మెల్యేకు ముందు చూపు లేదు..ఇరిగెల రాంపుల్లారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఇరిగెల

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆళ్లగడ్డ తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. ఆళ్లగడ్డ ప్రాంతంలో ఒకవైపు కె.సి కెనాల్ మరోవైపు తెలుగు గంగ ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్యం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో సాగునీరు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. శ్రీశైలం రిజర్వాయర్లో నీరు ఉన్నప్పుడు వాడుకోకపోవడం అనేది చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తయారైందన్నారు. కేసీకెనాల్‌కు అరకొర నీరు వదలడంతో 25వ లాకు వరకు నీరు వచ్చే పరిస్థితులు కనబడడం లేదన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వలేమని అధికారులు చేతులెత్తేసారని ఆయన ఆరోపించారు. సాగునీటి విషయంలో స్థానిక శాసనసభ్యునికి ముందుచూపు లేకపోవడం పరిస్థితులు ఇలా దాపురించినందుకు ఆయనే బాధ్యత వహించాలన్నారు. వర్షాలు లేకపోవడంతో నీటి ఇబ్బందులు ఎదురవుతాయని తెలిసినప్పటికీ ఎమ్మెల్యే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారన్నారు. దీనికి తోడు త్రాగునీటి కష్టాలు మొదలయ్యాయని, రైతులకు ఇచ్చే ఉచిత కరెంటును 9 గంటల నుంచి 6 గంటలకు కుదించారని ఆరోపించారు. రైతులకు ఇచ్చే ట్రాన్స్ఫార్మర్ల రేటును భారీ స్థాయిలో పెంచారని, త్వరలో బోర్లకు మీటర్లు బిగిస్తారని అధికారులు చెబుతున్నారన్నారు. రైతులు కూడా ఆలోచించాలని ప్రభుత్వం వారికి చేస్తున్న అన్యాయాలను గుర్తించాలని ఇరిగెల సూచించారు. రైతుల తరఫున జనసేన తరఫున పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలోవైకాపాప్రభుత్వాన్ని దించేందుకు టిడిపి జనసేన ఒకటయ్యాయన్నారు. ఉమ్మడి అజెండాతో, ఉమ్మడి మేనిఫెస్టోతో ముందుకు వెళ్తున్నామన్నారు. అటు రాష్ట్రంలో ఇటు ఆళ్లగడ్డలో వైకాపా పతనం దిశగా పనిచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోనిప్రభుత్వ గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు గ్రంధాలయ అధికారి అరుణ కుమారి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజైన బాలల దినోత్సవం పురస్కరించుకొని గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు అమీర్ భాష, న్యాయవాది షహినా బేగంలు పాల్గొని గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యత తో పాటు బాలల దినోత్సవం గురించి వివరించారు. ప్రభుత్వం బహుళ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏటా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలను ఆళ్లగడ్డలో విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి అరుణ కుమారి పిలుపునిచ్చారు.

# 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల పట్టణం లోని పింగళి సూరన స్మారక గ్రంధాలయంలో ఈ నెల 20 వ తేది వరకు నిర్వహించనున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా మొద టి బాలల దినోత్సవం మరియు భారత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జయంతి వేడుకలను పింగళి సూరనస్మారకనంద్యాల శాఖాగ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానకు ముఖ్య అతిథులుగా మండల విద్యా శాఖాధికారి పి. శివరామ్ ప్రసాద్ 13 వ వార్డు కౌన్సిలర్ సరస్వతి, మిడ్ టౌన్ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు కాల్వ నాగరాజు మరియు రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ ఎల్.ఎన్. నీలకంఠమాచారి హాజరయ్యారు. ఈ సందర్భం గా శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవల గురించి కొనియాడారు,నెహ్రూకి పిల్లలపై గల మక్కువ గురించి తెలియజేశారు. తలపై తెల్లటి టోపీ చాతిపై ఎర్రటి గులాబీ పెదవులపై చిరునవ్వు గల నెహ్రూ నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని పిలుపునిచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఇన్చార్జ్ గ్రంథాలయాధికారి అర్.ఇ.శ్రీధర్, పాఠకులు ఆదినారాయణ, వెంకటేశ్వ ర్లు,మల్లికార్జున, ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాసులు,మహేంద్ర, హుస్సేనప్ప, సుధాకర్ రావు, సుబ్బారావు, సుధాకర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

**ఎస్ డి ఆర్ పాఠశాల చైర్మెన్ శనివారపు కొండా రెడ్డి**

**ఎస్ డి ఆర్ పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు లని ఎస్ డి ఆర్ పాఠశాల చైర్మెన్ శనివారపు కొండా రెడ్డి అన్నారు. మంగళవారం మొట్టమొదటి ప్రధాని జహహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఎస్ డి ఆర్ పాఠశాల లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మెన్ శనివారపు కొండా రెడ్డి,స్కూల్ ప్రిన్సిపల్ విజయ శేఖర్ మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే అమితమైన ఆప్యాయత ప్రేమని అందుకే ఆయన జయంతిని చిల్డ్రన్స్‌డేగా జరుపు కుంటారని అన్నారు. తమ పాఠశాలలో పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరూ కష్ట పడి చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కంబాలపాడులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కంబాలపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్నందున మళ్ళీ సీఎంగా జగనే కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యురాలు కె.యి సుభాషిణి,క్రిష్ణగిరి సొసైటీ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి,పత్తికొండ మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు కటారుకొండ మాధవరావు,మండల కన్వీనర్ ఆర్.బి వెంకట రాముడు ,ఎస్.క్రిష్ణమూర్తి, రమేష్,బోయ మహేంద్ర,ముద్దయ్య,బోయ రమేష్,జయచంద్రా,మాదిగ మద్ది,వెంకటేష్ ,జయరాముడు,పెనుమాడ ఈశ్వరయ్య, బాపనదొడ్డి శ్రీరాములు,గుడెంపాడు మాదులు ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాలలదినోత్సవ వేడుకలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవాన్ని హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధానమంత్రి నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. కావున నేటితరం విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలలో ఉండేలా గమ్యాలను నిర్ణయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శివప్రసాద్, వెంకటరమణ, వెంకటలక్ష్మి, లక్ష్మయ్య, రవిశేఖర్, అనంత శ్రీనివాసులు, అల్లిపీరా, రాధ, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మికాంతరెడ్డి, భూకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్‌రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భానుప్రకాష్‌రెడ్డి, లక్ష్మిప్రభావతి, హుస్సేన్‌భాను, ప్రసాద్‌రావు, మునిరాజు, మహేష్, అల్లిపీరా, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మాయపల్లెలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



మాజీ ఎమ్మెల్యే బీసీ (ఫైల్‌ఫోటో)

**బనగానపల్లె (కొలిమిగుండ్ల) మేజర్,న్యూస్‌:**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఉమ్మాయిపల్లె గ్రామంలో బాబు షూరిటి - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాల్లో బాగంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డిప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబు అందించనున్న సంక్షేమ పథకాల గురించి వివరించడానికి ఉమ్మాయపల్లె గ్రామం వస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

# జవహర్ లాల్ నెహ్రూ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలో జవహర్‌లాల్‌నెహ్రూ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాబురావు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ 134వ జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. దేశానికి మొట్టమొదటి ప్రధాని అయిన నెహ్రూ విగ్రహం కర్నూలు నగరంలో లేకపోవడం బాధకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నెహ్రూ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాట్లాడుతూ కొలిమిగుండ్లలో వైకాపా నాయకులు దళిత న్యాయవాది విజయ్‌కుమార్‌పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు జాన్‌విల్సన్, దామోదరం రాధాక్రిష్ణ, బతుకన్న, బజారన్న, షేక్‌ఖాజాహుస్సేన్, ప్రమీల, వెంకటసుజాత, రాధిక, సత్యరాజు, మద్దిలేటి, లాజరస్, ఖాది, సాంబశివుడు, సుబ్రమణ్యం, విక్టర్, శివానంద్, కెవిలక్ష్మి, సారమ్మ, మద్దమ్మ, అయ్యమ్మ, హైమావతి, పుష్పలీల, రాజేశ్వరి, కరుణమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.



# ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మంగళవారం నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, అదనపు కమిషనర్ రామలింగే శ్వర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ భార్గవతేజ మాట్లాడుతూ పండిట్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, అందుకోసమే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటామన్నార. మేనేజర్ చిన్నరాముడు, ఆర్‌ఓ జునైద్, ఎంటిమాలజిస్ట్ వెంకటే శులు పాల్గొన్నారు.

# ఎలాంటి తప్పులు లేకుండా చూడండి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ అన్నారు. మంగళవారం నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారంరోజులుగా అందిని అభ్యంతరాలు, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపు జాబితా అందరికీ అందజేశామన్నారు. కర్నూలు అర్బన్ తహసీల్దార్ విజయశ్రీ,టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**పాములపాడు,మేజర్ న్యూస్ :** పాములపాడు శాఖ గ్రంథాలయంలో నవంబర్ 14 వ తేదీ బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని భారత దేశపు తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాములపాడు ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్‌ఎం నిజాముద్దీన్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠకులు రాముడు గౌడ్, వెం కటేశ్వర్లు, బాల రంగస్వామి రవి, మధుసూదన్ రెడ్డి, బీడీసీ నిర్వాహకులు హరికృష్ణ, కిరణ్ రాజు, సుబ్బరాయుడు, శ్యామ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగిందని గ్రంథాలయాధికారి సి. వి. కృష్ణారెడ్డి తెలిపారు.

## ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

**గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఎర్రకోట**


గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చూస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పుస్తక పఠనంతో విజ్ఞాన విలువలు పెంపొందుతాయని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ మేరకు గ్రంథాలయం ఉన్న పుస్తకాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు వార్తాపత్రికలను, గ్రంథాలయంలో పుస్తకాలను చదవడంతో జ్ఞానం పెరుగుతుందన్నారు. గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినిగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలు


నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె గ్రంథాలయశాఖ నందు ఆ శాఖ అధికారి బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతేకాక ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిరహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీమతి డి. సబేరా హాజరై గ్రంథాలయ ప్రారంభ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు జరుపుకుంటున్న బాలల దినోత్సవం గురించి ప్రస్తావిస్తూ నెహ్రూ పిల్లలను ఎంతో ప్రేమించేవారని స్వాతంత్ర్య సమరంలో పోరాటం చేసిన మహానేత అని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని వారి జన్మదినాన్నే బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రెరి డిప్యూటీ డైరెక్టర్ సి. శ్రీనివాస రెడ్డి గ్రంథాలయ వారోత్సవాల తనిఖీల్లో భాగంగా అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్లో గ్రంథాలయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.డి.సి ఆర్గనైజర్లు భాస్కర్ రెడ్డి, శివరామిరెడ్డి, మాధవి, రామాంజనేయులు, శ్రీనివాసులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ప్రజలు జగనన్ననే కోరుకుంటున్నారు..ఉప సర్పంచ్ షేక్ సుహేల్



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఆంధ్రప్రదేశ్‌కి జగనేఎందుకుకావాలి" చాగలమర్రి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్నారు, జగనన్న ప్రభుత్వంలోవివిధసంక్షేమ పథకాల ద్వారా చాగలమర్రి గ్రామంలో సంక్షేమ పథకాలకు అర్హులైన పేదలందరికీ డిబిటి నాన్ డిబిటి ద్వారా చాగలమర్రి సచివాలయం-3లో అభివృద్ధి కొరకు జగనన్న ప్రభుత్వం అందించిన సహాయం 48,82,17,012 కోట్ల రూపాయల తో జరిగిన అభివృద్ధి పనుల వివరాలను బోర్డు ద్వారా ప్రదర్శన చేసి గ్రామ ప్రజలకు తెలియజేశారు. కార్యక్ర మంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు, గ్రామ ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస పూజలు ప్రారంభం

**కార్తీక మాస పత్రికలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు**



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలో కార్తీక మాస పూజలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని సంతమార్కెట్ సమీపంలోని భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్తీక మాస పత్రికలనుఆవిష్కరించారు. అనంతరం ధ్వజారోహణం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు శివనాగప్ప, రాజేంద్రప్రసాదు, నాగరమేష్, చంద్రమౌళి, నాగేంద్రప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ద్వారా మేధోశక్తి పెంపొందుతుంది


నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధికారిణీ, పాఠకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** గ్రంథాలయాల ద్వారా మేదోశక్తి పెంపొందుతుందని, మెరుగైన పరిజ్ఞానాని కి విద్యాభాండాగారాలని గ్రంథాలయ అధికారిణి కవితా భాయి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్, సత్యసాయి పాఠశాల ఉపాధ్యాయులు అల్లాబకాష్, రఘు, ఖాదర్‌భాషా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం


పాఠశాలకు క్రీడా పరికరాలు అందిస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** మంగళవారం భారత తొలి ప్రధాని జవహర లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నిర్వహించే జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ యువ సభ్యుల సౌజన్యంతో పదివేల రూపాయల విలువచేసే క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు సహదేవుడు, ఉపాధ్యక్షులు కూర ప్రసాద్, కార్యదర్శి సోమేశుల నాగరాజు కోశాధికారి మామిళ్ళ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి, పురపాలక పాఠశాల స్థల దాత కాదర్ బాద్ నరసింగరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ డాక్టర్ సహదేవుడు డాక్టర్ అసదుల్లా మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ గురించి బాలల దినోత్సవ ప్రాధాన్యత గురించి వివరించారు. విద్యార్థులు ఉన్నతలక్ష్యంతో విద్యాభ్యాసం కొనసాగించాలని క్రమశిక్షణతో మెలగాలని చదువుతోపాటు క్రీడలలో కూడా పాల్గొని శారీరికదారుఢ్యం,మానసికస్థైర్యం పెంపొందించుకోవాలని చెప్పారు. లయన్స్ సభ్యులు భవనాసి నాగ మహేష్ కసెట్టి చంద్రశేఖర్, కూరా ప్రసాద్, రాజ్ పవన్, సందీప్ , డాక్టర్ శ్రవణ్, కిషోర్, మామిళ్ళ పవన్, బొగ్గరపు పవన్,ఆడిటర్ భరత్, రత్నకుమార్, సాయి మనోజ్, రాఘవ సుహాస్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, ఆరవేటి రఘు, శివ సాయి క్రీడా పరికరాల కొనుగోలుకు సహకరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, రవికుమార్ , ఉపాధ్యాయ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, లయన్స్ సభ్యులు కిషోర్, రత్న కుమార్, మామిళ్ళ పవన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

**జాతీయ బాలల దినోత్సవం జరుపుకున్న జీనియస్ గ్లోబల్ స్కూల్**





**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల కేంద్రంలోని జీనియస్ గ్లోబల్‌స్కూల్‌లో మంగళవారం జాతీయ బాలల దినోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 1 రామాంజనేయులు. ఎంఈఓ 2. నీలకంఠం విచ్చేశారు. ఈ సందర్భంగా భారతదేశం మొట్టమొదటి ప్రధాని అయిన జోహార్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ బాలలదినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఆయన మాటలను గుర్తు చేసుకొని. అమాయకమైన చూపులు. అందమైన నవ్వులు. స్వార్థం లేని మనసు. కల్మషం లేని మాటలు. మన జీవితంలో మర్చిపోలేని ప్రాయం పసితనం. అలాంటి బాలలే రాబోవు కాలాలకు దేశ పౌరులుగా మన దేశానికి అనేక రంగాలలో సైంటిస్టులు. విద్యావంతులు. వైద్యులు పోలీసులు లాయర్లు రాజకీయ నేతలుగా ఎదిగి మన దేశ కీర్తి ప్రతిష్టలు ఎల్లలేని పర్వతాలకు తాకుతూ మేధావులుగా దేశంలో నిలిచిపోతారని. మన సమాజం బాగుపడాలంటే ఈనాటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని ఇక్కడున్న టీచర్స్ ను విద్యా మేధావులను కోరడంమైనది. స్కూలు యజమాన్యం కరస్పాండెంట్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ. ఏదైనా సాధించాలని గోలు ఉంటే అది చిన్నతనం నుంచే నేర్పించాలని పిల్లల తల్లిదండ్రులు గాని. టీచర్స్ గాని బాధ్యత తీసుకొని రాయిని మలిస్తే శిల్పం ఎలా అవుతుందో అలా ప్రతి ఒక్క విద్యార్థిని ఏదో ఒక కోణంలో వాళ్ల ప్రతిభని గుర్తించి రాకెట్ కంటే వేగం హృదయాలను తీర్చిదిద్దాలని ఆయన కోరారు. రెండేళ్లకే మా స్కూలు ఇక్కడున్న మండలం పిల్లలందరికీ మంచి విద్యని చాలా చక్కగా అందిస్తున్నా టీచర్స్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ జైబా భక్తీయ. ఏవో శ్రీనివాసులు. టీచర్స్. స్కూల్ సిబ్బంది. పిల్లలు తల్లిదండ్రులు. తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి- డాక్టర్‌గోపినాథ్‌రెడ్డి


వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :** మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలని కర్నూలు కిమ్స్ హాస్పిటల్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ గోపినాథ్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని కిమ్స్ హాస్పిటల్ సెంట్రల్ లైబ్రరీలో మధుమేహంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవన శైలిలో భాగంగా వయసుతో తేడా లేకుండా మధుమేహ వ్యాధి అందరికీ వస్తుందన్నారు. ఈ వ్యాధిని టైప్-1, టైప్-2గా విభజిస్తారన్నారు. మధుమేహ వ్యాధికి తగిన నియంత్రణమైన ఆహార నియమాలు పాటిస్తే ఆ వ్యాధి అదుపులోకి వస్తుందన్నారు. మనం తీసుకునే ఆహారం మీద ఈ వ్యాధి ఆధారపడి ఉంటుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం వాల్‌పోస్టర్లు విడుదల చేశారు.

## అభివృద్ధి - సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

**- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు**

**ఆదోని రూరల్,మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని టీడీపీ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే మీనాక్షీనాయుడు పేర్కొన్నారు. మంగళవారం నాగలాపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024లో చంద్రబాబు అధికారం చేపట్టడం ఖాయమన్నారు. వైసీపీ ఆరాచకాలను ఎండగట్టి ప్రజల వద్దకు తీసుకెళ్ళి సంక్షేమ పథకాలు, టీడీపీ మెనూఫెస్టో కరపత్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు రామస్వామి, ఆరేకల్లు రామకృష్ణ, రంగన్న, లింగన్న, వెంకటేష్, ఉరుకుందు, రామలింగ, మల్లేష్, పాల్గొన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవం


సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

**మిడుతూరు (నందికొట్కూరు), మేజర్ న్యూస్ః** భారతదేశపు మొట్టమొదటి ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను నందికొట్కూరు పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ నిర్మలాదేవి బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకోవడానికి భారత ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జయంతిన ఈ ఉత్సవం జరుపుకుంటారు. నెహ్రూకు పిల్లలతో వున్న బాంధవ్యాన్ని చాచా నెహ్రూ ప్రేమగా పిలుచుకుంటారు. నేటి బాలలే రేపటి బావి భారత నిర్మాతలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టిన అనంతరం పిల్లలకు బహుమతులు అందజేశారు. హెడ్‌మాస్టర్ నాగేశ్వరావు, ఇంచార్జి విజయకుమార్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుల్లయ్య

## ఘనంగా రవీంద్ర విద్యానికేతన్‌లో బాలల దినోత్సవం వేడుకలు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య మాట్లాడుతూ భవిష్యత్‌పైన అంచనాలతో ఆనాడు నెహ్రూ దూరదృష్టి వల్ల నేడు దేశంలో ఐఐటీలు, ఐఐఎంలు ఏర్పడ్డాయి. విద్యార్థులైన మీరందరూ కూడా వారిని స్ఫూర్తిగా తీసుకొని వారిలాంటి ముందుచూపు ఆలోచనలు కలిగి ఉండి భవిష్యత్ తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ వంశీధర్, కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన సంక్షేమ సంఘం ఎన్నిక


ఎన్నికైన నంద్యాల జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం సభ్యులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీలో ఉన్న శాలివాహన సంక్షేమ సంఘం కార్యాలయంలో నంద్యాల జిల్లా శాలివాహన సంక్షేమ సంఘంను రాష్ట్ర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర, అనంతరమణ, తదితరుల సమక్ష్యంలో ఎన్నుకోవడం జరిగింది. నంద్యాల జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పొంతలపాడు మద్దయ్య, ప్రధాన కార్యదర్శిగా కాల్వ బలరాముడు, కోశాధికారిగా కోవెలకుంట్ల దస్తగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాయిబాబా, గురుమూర్తి, అసోసియేట్ అధ్యక్షునిగా బనగానపల్లె సురేష్, నగర అధ్యక్షునిగా గురునాథ్, ఉపాధ్యక్షులుగా నాగభూషణం, గౌరవాధ్యక్షులుగా బండల రాముడు, గౌరవ సలహాదారుడుగా తులసిరాముడులను ఎన్నుకున్నట్లు తుగ్గలి నాగేంద్ర తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



నివాళులర్పిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పగిడిరాయి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో హెచ్‌ఎం గిడ్డమ్మ మాట్లాడుతూ చిన్నారులు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. తుగ్గలి సాధన పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్ విద్యార్థులతో కేక్ కట్ చేయించారు.

## సహకార సంఘం జాతీయ వారోత్సవాలు ప్రారంభం


పతకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని జొన్నగిరి, పెండేకల్లు ఆర్ఎస్, ఉప్పర్లపల్లె, మారెళ్ళ గ్రామాల్లో పరపతి సహకార సంఘం కార్యాలయాల్లో మంగళవారం జాతీయ సహకార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవోలు గిడ్డయ్య, మనోహన్‌నాయుడు సహకార పతకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉద్యోగులు మధు, నాగరాజు, సురేంద్ర, గిరేంద్ర పాల్గొన్నారు.

## జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్‌లో ఘనంగా వరల్డ్ డయాబెటిస్ డే



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని జెమ్ కేర్ కామినేని హాస్పిటల్‌లో మంగళవారం వరల్డ్ డయాబెటిస్ డేను నిర్వహించారు. షుగర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. 200మందికిపైగా ఉచిత షుగర్ పరీక్షలు చేశారు. అనంతరం డాక్టర్ ఎస్‌వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆహారపు అలవాట్లు, ప్రతిరోజూ వ్యాయామం చేయడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అనంతరం హాస్పిటల అందిస్తున్న ప్యాకేజీ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాఘవేంద్ర, రవిబాబు, బాలమురళీక్రిష్ణ, రామ్మోహన్‌రెడ్డి, గణేష్, రమణబాబు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే


సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** మండలంలోని పెసరవాయి గ్రామంలో దాదాపు రూ.40 లక్షలతో నిర్మించిన రైతు భరోసా, హెల్త్ సెంటర్‌ను పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివి అని జగనన్న తలంచి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన దాదాపు 50 కుటుంబాలు వైసీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సమక్ష్యంలో వైసీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎల్లారెడ్డి, నంద్యాల జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శిరుప శ్రీనివాస్‌రెడ్డి, రాజారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచు శేఖర్, దామోదర్‌రెడ్డి, జడ్పీటీసీ ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు శివరామిరెడ్డి, ఆర్బీకె చైర్మెన్ పుల్లయ్య, వైసీపీ సెక్రటరీ రఘుమాధవరెడ్డి, అనీల్‌కుమార్‌రెడ్డి, ఒండుట్ల రవీంద్రారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ



విద్యార్థినికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** బాలల దినోత్సవం పురస్కరించుకుని గతనెల జమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీరత్ క్విజ్ 23 పరీక్ష ఫలితాల బహుమతులను జమాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జమాన్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి రూ.10వేలు నంద్యాల ముల్లాన్‌పేట బాలికల ఉర్దూ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని, షేక్ షకీరాకు దక్కిందని, రెండో బహుమతి రూ.5వేలు టెక్కె మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి షేక్ మహబూబ్‌బాషా, మూడో బహుమతి రూ.3వేలు అభ్యుదయ విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థి రేష్మాకు దక్కింది. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 8సంవత్సరాల నుంచి నిరంతరంగా నిర్వహిస్తున్న సీరత్ క్విజ్ లాంటి మహత్తరమైన కార్యక్రమాన్ని అభినందించారు. దీనివల్ల ప్రవక్త జీవితచరిత్ర మహోన్నత నడవడికను విద్యార్థులు అవలంబించుకోవాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా మాట్లాడుతూ మహాప్రవక్త జీవితం అందరికీ ఆదర్శమని అందరూ కులాలకు మతాలకు అతీతంగా వారి జీవిత చరిత్ర తెలుసుకుంటే సుఖశాంతులతో జీవితం సాఫల్యమవుతందన్నారు. కన్వీనర్ నవభారత్ హుసేన్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ ఆరిఫ్, నిజాంఖాన్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెఎన్‌టీయూఏ ఆక్వాటిక్స్ టీమ్ సెలెక్షన్



ఎంపికైన విద్యార్థులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** నగరంలోని అశోకా కళాశాలలో మంగళవారం జెఎన్‌టీయూఏ ఆక్వాటిక్స్ టీమ్ సెలెక్షన్స్ జరిగాయి. ఈ సెలెక్షన్స్‌లో కళాశాలకు చెందిన యశ్విత, శ్రావణి ఎంపికయ్యారు. జెఎన్‌టీయూఏ అనంతపురం యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ బి.జోజిరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కోచ్ నటరాజ్, అశోకా కళాశాల ట్రైనింగ్ హెడ్ విజయ్‌క్రిస్టీ, ఏఓ టి.ధవళేశ్వర్, ఫిజికల్ డైరెక్టర్స్ జయలక్ష్మి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండలంలోని నన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం ప్రాణేష్‌కుమార్ గ్రంథాలయ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఆదర్శ పాఠశాల హెచ్‌ఎం ఆదినారాయణరెడ్డి, సివి.రామన్ పాఠశాల హెచ్‌ఎం హుసేన్, శారద పాఠశాల హెచ్‌ఎం ఇతియాజ్ పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఆర్థికంగా బలోపేతం

### - బండి ఆత్మకూరు మండల వైసీపీ నాయకులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ చిన్న సంజీవరెడ్డి

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు ఆర్థికంగా బలోపేతం అయ్యారని ఎంపీపీ బేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైసీపీ కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, జేసీయస్ కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డిలు అన్నారు. మంగళవారం ఏ.కోడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ జ్ఞాన భరణం అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. వాలెంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి గడపకు చేరవేర్చారని సంక్షేమం నినాదంతోనే వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేలా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. రాష్ట్ర, నియోజకవర్గాలు సుభిక్షంగా ఉండాలంటే జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకొని ఎమ్మెల్యేకు శిల్పాకు పట్టం కట్టాలని కార్యక్రమానికి వచ్చిన రైతులు మహిళలకు, వైసీపీ కార్యకర్తలకు సూచించారు. అనంతరం గ్రామంలోని సానుభూతిపరుల ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో ఈఓఆర్‌డీ శ్రీనివాసులు, ఏఓ హనీఫ్ ఖాన్, పంచాయితి కార్యదర్శి సుబ్బారావు, మండల ఉపాధ్యక్షుడు రాగాల రమణ, వైసీపీ నాయకులు దేశు వెంకటరామిరెడ్డి, చక్రపాణి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ విక్రమ్ సింహా, క్రిష్ణా మల్లారెడ్డి, చిన్న రామసుబ్బారెడ్డి, సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, బూరం శివలింగం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో అఖండ శివచతుస్సప్తాహభజనలు ప్రారంభం



**శ్రీశైలం, మేజర్‌న్యూస్ :** లోక కల్యాణం కోసం దేవస్థానం ప్రతి ఏటా కార్తికమాసంలో అఖండ శివచతుస్సప్తాహభజన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ అఖండ శివ భజనలు కార్యక్రమం మంగళవారం ఉదయం నుండి ప్రారంభమయ్యాయి. రాత్రింబవళ్ళు నిరంతరంగా జరిగే ఈ అఖండ శివ భజనలు మార్గశిర శుద్ధ పాడ్యమి రోజున (14.12.2023) ముగియనున్నాయి. ఈ భజనలలో శివప్రణవ పంచాక్షరి మంత్రమైన "ఓం నమ:శివాయ" భజించబడుతోంది. కాగా ఈ భజన ప్రారంభంలో ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు, వేదపండితులు సంకల్పం పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, సమృద్ధిగా పాడి లభించాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు జరగకుండా ఉండాలనీ, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, అన్ని సామాజిక వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు లోక కల్యాణ సంకల్పాన్ని చెప్పారు. తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజను చేయడం జరిగింది. అనంతరం కంకణ జరిపించబడింది. ఈ పూజాదికాల అనంతరం భజన భక్తులు కంకణాలను ధరించారు. కంకణధారణ తరువాత అఖండ శివభజనలు ప్రారంభించబడ్డయి. కాగా ఈ భజనలలో కర్నూలు జిల్లాకు చెందిన మూడు భజన బృందాలకు మరియు కర్ణాటకకు చెందిన నాలుగు భజన బృందాలకు అవకాశం కల్పించబడింది. గురునిమిషాంబదేవి భజన మండలి, కర్నూలు (14.11.2023 నుండి 19.11.2023), చెన్నకేశవ నాటక కళాభజన మండలి, కర్నూలు (19.11.2023) నుండి 23.11.2023), గంగా భవాని మాతా దేవాలయం కమిటీ, కర్నూలు ( 23.11.2023 నుండి 27.11.2023) శ్రీశైల మల్లికార్జున భజన సంఘం, బళ్ళారి, కర్ణాటక రాష్ట్రం (27.11.2023 నుండి 01.12.2023), మౌళీ బసవేశ్వర భజన సంఘ్, గోపనదేవరహళ్ళి, రాయచూర్ జిల్లా (01.12.2023 నుండి 05.12.2023), మల్లికార్జున భజన మండలి, సుమ్మేశ్వరాహాల్, రాయచూర్ జిల్లా, కర్ణాటక (05.12.2023 నుండి 09.12.2023) ప్రభులింగ సేవా సంఘ్, గోపనదేవరహళ్ళి, రాయచూర్ (09.12.2023 నుండి 13.12.2023), వారు భజనలను చేయనున్నారు.

# అభివృద్ధిని చూసే... వైసిపిలోకి చేరికలు : ఎమ్మెల్యే శిల్పా

## - ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరిన 25 కుటుంబాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందిస్తు ప్రజల వద్దకే పాలన తెచ్చారని, రాష్ట్రంలో జగన్, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరుతున్నారని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సిద్దెపల్లి గ్రామానికి చెందిన 25 కుటుంబాలు ఎల్లారెడ్డి, సుబ్బయ్యల ఆధ్వర్యంలో వైసిపి పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే శిల్పా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ ప్రజల సంక్షేమాభివృద్ధికి ఎంతో కృషి చేశామని, ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే అందిస్తున్న ఘనత వైసిపిదేనని అన్నారు. తాను నియోజకవర్గంలో తాను ఎంతో అభివృద్ధి చేశానని, సొంత నిధులతో నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచానని, తాను చేసిని అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చూసి ప్రజలు వైసిపి పార్టీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారని అన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలు చూశారని, తాము చేసిన అభివృద్ధే శ్రీరామ రక్షగా నిలిచి అఖండ మెజార్టీతో మళ్లి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం పనులు కాంట్రాక్టర్ చేతివాటం

- నెల తిరగకముందే ఒక్క వర్షానికే కంకర తేలి, కూలిపోతున్న సిమెంట్ నిర్మాణాలు
- పనికిరాని మట్టి వేసి ఆపై సిమెంట్, బెడ్, కంకర
- నాసిరకం పనులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించినా కాంట్రాక్టర్లలో మార్పు లేదు
- పి.పి.ఎస్.ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ.పుల్లారెడ్డి



ఐటీసీ కంపెనీ వద్ద నాసిరకం పనులు చేశారని చూపుతున్న పుల్లారెడ్డి, సభ్యులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పత్రికలు ప్రజల నుండి ఎన్ని విమర్శలు వచ్చినా నాసిరకం నిర్మాణాల వల్ల ప్రజాధనం వృధా కొనసాగుతూనే ఉంది. హైవే రోడ్డు పక్కన ఐటిసి కంపెనీ ఎదుట జరుగుతున్న సిమెంటు బెడ్ కంకర నిర్మాణ పనులు నెల తిరగకముందే ఒక వర్షానికే కంకర తేలి కాలు తగిలితే కూలిపోతున్నాయిని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి విమర్శించారు. మంగళవారం కల్లూరు అర్బన్ ఐటిసి కంపెనీ వద్ద మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చేపట్టిన సిమెంట్ నిర్మాణాలను పి పి ఎస్ ఎస్ కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ దిక్కులేని శవాన్ని మట్టి చేసినట్లుగా పాత మట్టి వేసి ఆపై సిమెంటుతో బిడ్ కంకర నిర్మాణాలు నాసిరకంగా జరుగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్ల వెనక అధికార పార్టీ హస్తం ఉందా? లేదంటే ఎందుకు ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదని ప్రశ్నించారు. నాసిరకం పనులు చేస్తూ ప్రజాధనం వృధా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గతంలో నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్చరించినా కాంట్రాక్టర్లలో ఏలాంటి మార్పు రావడం లేదన్నారు. నగర నాయకులు ఎం నాగరాజు, బి శశి కుమార్ రెడ్డి,కె మధుసూదన్ మాట్లాడుతూ ఎవరైనా నిర్మాణ పనులు చేపట్టే ముందు లూజుమట్టి తొలగించి ఎర్రమట్టి వేసి రోలర్ తిప్పి ఆపై సిమెంటుతో నిర్మాణాలు చేపడతారని అన్నారు. కానీ ఇక్కడ సిమెంటుతో వేసిన బెడ్ కంకర్ రోడ్డు అప్పుడే శిథిలమైందని, ఇది పూర్తిగా తొలగించి కొత్త నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నాసిరకం నిర్మాణాలకు బిల్లు ఇవ్వరాదన్నారు.నాసిరకం నిర్మాణాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఇంజనీర్లపై చర్య తీసుకోవాలన్నారు. ప్రతినిధి బృందంలో సివి రమణ, ఎన్.మదిలేటి, వి.భాస్కర్‌రెడ్డి, కే.విష్ణు, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్యలో బాలల దినోత్సవ వేడుకలు



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని వెంకటాద్రి నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం సురేష్, ఆర్.ఐ రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ చాచా నెహ్రూ ఆయన బాల్యం, విద్యాభ్యాసం గురించి వివరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మీరు మీ జీవితంలో ముందుకెళ్లాలని తెలియజేశారు. చిన్నారులు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సమీనాభాను, డీన్ మల్లిఖార్జున, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మా నమ్మకం నువ్వే జగనన్న



**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** హాలహార్వి గ్రామ సచివాలయం నందు కార్మిక శాఖ మంత్రి గుమ్మానూరు జయరామ్ అధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మండల కన్వీనర్ భీమప్ప చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న తోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమని అన్నారు.గూళ్యం గ్రామ సచివాలయం పరిధిలో సీఎం జగనన్న ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంత లబ్ది పొందింది వారికి తెలియజేసేలా సంక్షేమ పథకం బోర్డును ఆవిష్కరించారు.అనంతరం నారాయణ స్వామి మాట్లాడుతూ గ్రామ సచివాలయం పరిధిలోని ప్రజలు సీఎం జగనన్న నవరత్నాలలో భాగంగా ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ మరియు పరోక్ష నగదు భదిలీ ద్వారా మొత్తంగా ? 22,3720.228 రూపాయలను లబ్ది చేకూర్చే విధంగా మన ప్రభుత్వం పాలన సాగిందన్నారు.ఈ గ్రామ సచివాలయం పరిధిలోనే మనందరి కళ్ళ ఎదుటనే ఇంత మొత్తంతో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా, కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీ తేడా లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కాబట్టే మరలా మన ఆంధ్రప్రదేశ్‌కి జగనే మళ్ళీ కావాలంటూ మా నమ్మకం నువ్వే జగనన్న అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగప్ప,సొసైటీ చైర్మన్ హార్దగేరి శీనప్ప,ఎంపీపీ నెట్టికంటమ్మ, వైస్ ఎంపీపీ నాగేష్, మండల జెసిఎస్ కన్వీనర్ రంజిత్‌కుమార్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు బాధ్యతగా పని చేయాలి

## మండల సర్వసభ్య సమావేశం - ఎంపీపీ బోయ శారద



మండలం సర్వసభ్య సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి మృతికి సంతాపం తెలుపుతున్న ప్రజాప్రతినిధులు అధికారులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** అధికారులు ప్రజలకు బాధ్యతగా పనిచేయాలని కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీది వేముల ప్రభాకర్ రెడ్డి కల్లూరు ఎంపీపీ బోయ శారద అన్నారు. మంగళవారం కల్లూరు ఎంపీడీవో సమావేశ హాలులో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బోయ శారద అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా జడ్పిటిసి సభ్యులు ఆల ప్రభాకర్ రెడ్డి అకాల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. విద్యుత్ శాఖకు చెందిన ఏ అధికారి కూడా సమావేశానికి హాజరు కాకపోవడంతో సర్పంచులు ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు సర్పంచులకు ఎంపీటీసీ సభ్యులకు తెలియజేయడంలో అధికారులు వివక్ష చూపుతున్నారని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సమావేశంలో లేవనెత్తారు. సమావేశంలో ఎంపీడీవో జీవీ రమణమూర్తి డిప్యూటీ తాసిల్దార్ గిరి కుమార్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా చాచా నెహ్రూ జయంతి కార్యక్రమం



నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** మొట్ట మొదటి భారత ప్రధాని దివంగత పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతి కార్యాక్రమం స్థానిక ఈబిసి కాలనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలూరు నియోజిక వర్గ కర్నూల్ జిల్లా పార్టీ సహాయ కార్యాదర్శి ఎం.అమానుల్లా చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమానుల్లా మాట్లాడుతూ మోతిలాల్ నెహ్రూ అప్పట్లో పేరు మోసిన లాయర్ భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్నారన్నారు.ఆయన బాల్యమంత ఇంట్లోనే గడిపి విద్యాను నేర్చుకోవ డానికి అప్పట్లో ప్రత్యేకంగా మాస్టర్ ఏర్పాటు చేసుకున్నారని ఆయన ఇంటికి వచ్చి విద్యాను నేర్పించారని తెలిపారు.ఈ కార్యాక్రమంలో బోయ వీరేష్, నాగప్ప, చాకలి శేకర్‌ఖలీల్, పరసప్ప, సుధాకర్, వీరేష్, ఇజాజ్ పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో సోమవారాలు, పౌర్ణమిరోజున పుష్పాలంకరణ



**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** కార్తికమాసోత్సవాలు 14.11.2023 నుండి 12.12.2023 వరకు జరుగనున్నాయి. ఈ కార్తికమాసాల పర్వదినాలలో ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేయడం జరుగుతోంది. అదేవిధంగా కార్తికమాసంలో ప్రతి సోమవారాలు మరియు పౌర్ణమిరోజున నిర్వహించే లక్షదీపోత్సవం మరియు పుష్కరిణిహారతి సందర్భంగా కూడా పుష్పాలంకరణ చేయబడుతుంది. ఈ పుష్పాలంకరణకు గాను ఎర్రబంతి, పసుపు బంతి, తెల్లచేమంతి, గులాబి, ఆస్టర్, జబ్రా, కార్నేషన్, యేస్, స్నోబాల్ తదితర పూలను వినియోగించడం జరుగుతుంది. ఈ అలంకరణకు వినియోగించే కొన్ని రకాల పుష్పాలను విజయవాడకు చెందిన వేణుమాధవ్ విరాళంగా అందజేస్తున్నారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ కార్తీకమాసంలో మొత్తం తాము విరాళంగా అందిస్తున్న పుష్పాల విలువ దాదాపు రూ. 4లక్షలు దాకా ఉంటుందని తెలిపారు.

## నది తీర ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం స్నానం ఆచరించే భక్తులు నది తీర ప్రాంతాల దగ్గర అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మహిళలు ఒంటరిగా వెళ్లకూడదన్నారు. లోతుగా ఉన్న ప్రాంతాకలు వెళ్లడం ప్రమాదకరమన్నారు. దీపాలు వెలిగించేటప్పుడు మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ నదీ స్నానాలు ఆచరించి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. పోలీసులు సూచించే నిబంధనలు భక్తుల రక్షణ, భద్రత కోసమేనని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి

**– టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



సమావేశంలో మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. మంగళవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత అరాచకాలు, విధ్వంసాలు, కూల్చడాలు, కక్ష సాధింపు రాజకీయాలు, పోలీసుల వేధింపులు, తెలుగుదేశం పార్టీ వారిపై దాడులు, పోలీసుల కేసులు అధికమయ్యాయన్నారు. చంద్రబాబునాయుడు ఎటువంటి తప్పు చేయకపోయినా కక్ష సాధింపుతో ఆయనపై అక్రమ కేసు బనాయించారన్నారు. ఇటువంటి తప్పుడు కేసులకు టీడీపీ భయపడదన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్ర ప్రజలపై పన్నుల భారం మోపాడని ఆరోపిం చారు. అధికార పార్టీ చేసే తప్పులను ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టడం పరిపాటిగా మారిందన్నారు. ఈ అరాచకాలు ఎన్నాళ్లు సాగవని, 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడాలని కోరారు.

## నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టండి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** పెండింగ్‌లో ఉన్న రీ సర్వే ప్రక్రియను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని, ఇళ్ల నిర్మాణంలో పురోగతి చూపాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అన్నారు. మంగళవారం జిల్లా అధికారులు, మండల స్పెషలాఫీసర్లు, ఎంపీడీవోలతో రీ సర్వే, హౌసింగ్, ఉపాధి హామీ పనుల తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీసర్వేకు సంబంధించి ఇప్పటి వరకు 159గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి కాగా ఆదోని డివిజన్‌లో ఇంకా 10గ్రామాల్లో పెండింగ్‌లో ఉందని, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హౌసింగ్‌కు సంబంధించి గ్రౌండింగ్ శాతంలో 15మండలాలు 90శాతం కంటే తక్కువ పురోగతి సాధించాయని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి 86 భవనాలను సంబంధిత శాఖల అధికారులకు స్వాధీనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు పనులు కల్పించడంలో సరైన పురోగతి లేదని, అన్ని మండలాల ఎంపీడీవోలతో సమావేశం ఏర్పాటు చేయాలని డ్వామా పీడీ, జడ్పీ సీఈవోను ఆదేశించారు. జేసీ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ సీసీఎల్‌ఏ ఆదేశాల మేరకు నవంబర్ 20వతేదీనాటికి విలేజ్ సర్వేయర్, వీఆర్‌ఓ లాగిన్‌లో డేటా ఎంట్రీ పనులు పూర్తి చేయాలన్నారు. అప్పుడే డిసెంబర్ చివరి నాటికి ఫైనల్ ఆర్‌ఓఆర్ పూర్తి చేయగలుగుతామన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, పత్తికొండ ఆర్డీవో రామలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, ఇన్‌చార్జి హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

## తెలుగుదేశం ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారు: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. టీడీపీ వస్తే ప్రజలపై పడుతున్న పన్నుల భారం తగ్గి, కుటుంబ ఆదాయం పెరుగుతుందని ప్రజలు నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. మంగళవారం నగరంలోని 42వవార్డు పరిధిలోని చల్లావారివీధిలో ఆయన బాబుష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వీధుల్లోని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు టిడ్కో ఇళ్లు, తాగునీరు, వీధిలైట్లు, పింఛన్లు, మురుగు కాల్వల సమస్యలు మొరపెట్టుకున్నారు. తాను గెలిచిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తానని టీజీ భరత్ హామీ ఇచ్చారు. అనంతరం టీడీపీ మొదటి విడతగా విడుదల చేసిన మినీ మేనిఫెస్టో చూపిస్తూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి ఓటు వేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలన ఉంటుందన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని మహిళలను అభ్యర్థించారు. యువతకు స్థానికంగా ఉద్యోగాలు కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎస్.వలి, చంద్రశేఖర్, హరి, తిమ్మారెడ్డి, రామక్రిష్ణ, దిలీప్, షాషావలి, సత్యారెడ్డి, రంజిత్, శేషు, అయ్యన్న, సురేఖ, ఉమా, ఆఫ్రిన్, మాధవి పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న టీజీ భరత్

## గోమాతను పూజిస్తే సకల కోటి దేవతలను పూజించినట్లే

**– గోవు గొప్పతనం గురించి తెలుసుకోవాలి**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో మంగళవారం స్థిరమైన భవిష్యత్తు గురించి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, పత్తిపాటి రామయ్య, కాంచీపురంకు చెందిన శోభిత, డైరెక్టర్ హేమంత్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గోమాత గొప్పతనం గురించి వివరించారు. గోవు అన్ని విధాలుగా స్వచ్ఛమైనదని, గోవు నుంచి ఎన్నో పొందవచ్చన్నారు. గోవు పేడ మనకు పలు విధాలుగా ఉపయోగపడుతుందన్నారు. కళాశాల విద్యార్థులకు అవగాహన కొరకు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్‌లో భాగంగా గోవు గురించి పరిశోధన కొరకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. గోవులపై ఎన్నో రిశోధనలు చేసి మరెన్నో కొత్త విషయాలు తెలుసుకోవాలన్నారు. రామయ్య మాట్లాడుతూ తాను ఐదు సంవత్సరాల ఉన్నప్పటి నుంచి గోవుపై పరిశోధనలు ప్రారంభించానని తెలిపారు. వేదాలను మన భాషలోనికి అనువదించడంలో 50 సంవత్సరాలకు పైగా చేస్తున్నానని తెలిపారు. రుగ్వేదంలోని పలు అంశాలను వివరించారు. యోగవల్ల మనకు కలిగే ఉపయోగాల గురించి తెలిపారు. వీటిపై 13 పుస్తకాలను రచించానని తెలిపారు. శోభిత మాట్లాడుతూ గోవు పాల నుంచి గోవు మూత్రం వరకు గోవువల్ల ఎన్నో గోవుల నుంచి 15మెగా వాట్స్ విద్యుత్‌ను తయారు చేయవచ్చన్నారు. ఆవు నెయ్యి ఎన్నో రోగాలను నయం చేయగలదన్నారు. ఆవుపేడతో ఇళ్లు అలకడం వల్ల సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన కిరణాలు నుంచి ఉపశమనం కలుగుతందన్నారు. గోవుపేడ వల్ల భోపాల్ గ్యాస్ నుంచి ఎంతో మంది కుటుంబాలు బయడపడ్డారన్నారు. కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ అరబ్ కాన్ఫరెన్స్‌లో జరిగిన విషయాలను గురించి తెలిపారు. గోవుల ద్వారా ఇంధనం తయారు చేసుకోవచ్చన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని వివిధ పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ 134వ జయంతి వేడుకలను నగరంలోని విద్యా సంస్థల్లో నిర్వహించుకున్నారు.

**కేశవరెడ్డి పాఠశాలలో :** నగరంలోని అన్ని కేశవరెడ్డి పాఠశాలల్లో జవహర్‌లాల్‌నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.కేశవరెడ్డి మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడు, సాహిత్య కోవిదుడైన నెహ్రూ దేశానికి ఎంతో ముందుకు నడిపిస్తూ ఎంతోమంది రాజకీయ నాయకులకు, దేశ ప్రజలకు మార్గదర్శకుడయ్యాన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. అనంతరం ఆట, పాటల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

**సాయిసుబ్బయ్య రవీంద్ర పాఠశాలలో :** నగరంలోని సాయిసుబ్బయ్య రవీంద్ర పాఠశాలలో మంగళవారం చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ సుబ్బయ్య బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

**సిరాక్ ఆంగ్ల ఉన్నత పాఠశాలలో :** నగరంలోని సిరాక్ ఆంగ్ల ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం ఏర్పాటు చేసిన కబడీ పోటీలను ఉర్దూ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు, పాఠశాల అధినేత జిఎండి.ఇబ్రహీం ప్రారంభించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూనెహ్రూ స్ఫూర్తితో అందరూ ముందుకు వెళ్లాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం వజీరాఖతూన్, షంషాద్‌బేగం, వ్యాయామ ఉపా ధ్యాయులు కొండెపోగు చిన్నసుంకన్న, ఉపాధ్యాయులు రమేష్, ఓబేదుల్లా, రియాజ్, నవీన్, మజర్, కనకదుర్గమ్మ, శమంతకమణి, షకున్‌బీ పాల్గొన్నారు.

**కెఎన్‌ఆర్ పాఠశాలలో :** నగరంలోని కెఎన్‌ఆర్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్‌జోన్స్ ఆధ్వర్యంలో నెహ్రూ జీవిత చరిత్ర అంశంపై నిర్వహించిన పోటీల్లో 8, 9, 10తరగతి విద్యార్థులకు బహుమతులు అందవవారు. లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, లయన్ గోపినాథ్, లయన్ రాయపాటి నాగలక్ష్మి పాల్గొన్నారు.

**ఆవోపా ఆధ్వర్యంలో :** నగరంలోని ఎస్‌విఎస్ పోర్ట్ పాఠశాలలో ఆవోపా ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆవోపా అధ్యక్షుడు ఎన్.వి.సురేష్, జవహర్‌బాబులు వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు.




కేశవరెడ్డి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు




సిరాక్ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



సాయి సుబ్బయ్య పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న దృశ్యం



ఆవోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం